ANDHRA BHOOMI ... Grams: "BHOOMI" ... Redg. H. 309
SECUNDERABAD, ANDHRA PRADESH Phone: Editorial—72127 Office—Three Lines—72126

ఉదయం *

Largest Circulated Telugu Daily Published From The Capital

సున్నితము, కష్టంలేని సర్వీసుకు
గణేష్
రోలింగ్ షట్టర్లు
తయారు చేయువారు
గణేష్ రోలింగ్ షట్టర్స్
అండ్ ఇంజనీరింగ్ వర్క్స్
1-8-1024, కవాడిగూడ, సికింద్రాబాద్ ఫోన్: 77767

ఆంధ్రభూమి

ఎడిటర్: గోరాశాస్త్రి

INFORMATION CENTRE ANDHRA PRADESH HYDERABAD
H2431

పాదరక్షలు ఎవరికైన ఎందర్యంలోనైన తగియున్నవి
ఫుట్ వియర్
ఆబిడ్ సర్కిల్, స్టేషన్ రోడ్డు ఫోన్: 51944
Metro FOOTWEAR
(Khan & Sons)

సంపుటి 11 : సంచిక 291 * సికింద్రాబాద్ 29—7—1971 గురువారం * 6 పేజీలు : 13 పైసలు

రాజ్యాంగం సవరణకు పార్లమెంటు అధికారం పునరుద్ధరణకై బిల్లు

ఆస్తులస్వాధీనానికిసంబంధించిన31వసూత్రంమార్పునకుకూడాబిల్లులోక్‌సభలోప్రతిపాదన

ప్రభుత్వ చర్యల నిరోధానికి మితవాద పక్షాల విఫలయత్నం: అధికారవర్గ సభ్యుల హర్షం

న్యూఢిల్లీ జూలై 28 (యు.ఎన్ ఐ)

రాజ్యాంగంలోని ఏ భాగాన్నయినా సవరించే అధికారాన్ని తిరిగి పార్లమెంటుకు లభింపచేయడానికి, ఆస్తుల స్వాధీనీకరణకు సంబంధించిన 31వ ఆర్టికల్‌ను మార్చడానికి అవకాశం కల్పించే రెండు రాజ్యాంగ సవరణ బిల్లులను న్యాయశాఖ మంత్రి శ్రీ హెచ్. ఆర్. గోఖలే నేడు అధికార కాంగ్రెస్ సభ్యుల హర్షధ్వానాల మధ్య లోక్‌సభలో ప్రవేశపెట్టారు.

ప్రతిపక్షసభ్యులు ముఖ్యంగా స్వతంత్ర జనసంఘ్, ఇండిపెండెంట్ సభ్యులు లేవనెత్తిన అభ్యంతరాలపై ఆ ప్రతిపాదనకు పూర్వం 9 నిముషాలసేపు వాదోపవాదాలు జరిగాయి. వాదోపవాదాల అనంతరం ఒక బిల్లు తరువాత మరొకబిల్లును శ్రీ గోఖలే పరిపాదించారు.

మొదటి బిల్లునుకూడా ప్రవేశపెట్టక ముందే జనసంఘ్ నాయకుడు శ్రీ వాజపేయి తమ పక్షసభ్యులతోసహా సభనుండి వాకౌట్ చేసారు.

ఆస్తుల బిల్లును ప్రతిపాదించవద్దా అనే విషయంపై సమగ్రంగా చర్చ జరిపే అవకాశం కల్పించలేదనీ, స్పీకర్ ధిల్లాన్ పెద్దపట్టు నిరసనగా వాకౌట్ చేస్తున్నామనీ శ్రీ వాజపేయి తెలిపారు.

నేడు సభ్యులు తొలుత ఆగ్రహంతో నిండిపోయినది. బిల్లుల ప్రవేశపెడగకుండ నుండి అనుమతిపొందే నిమిత్తం మంత్రి శ్రీ గోఖలే లేచి నిలబడగానే అధికార కాంగ్రెస్ సభ్యులు బల్లలు చరుచుతూ హర్షధ్వానాలు తెలిపారు.

ఆ బిల్లు ప్రతిపాదనకు శ్రీయుతులు సి కె దేవ్ (స్వ) ఫార్వర్డ్ బ్లాక్ (మార్క్సిస్ట్) అభ్యంతరం లేవనెత్తుతూండగానే కాంగ్రెస్ సభ్యులు "సిగ్గు" "సిగ్గు" అని కేకలు వేసారు.

ఆస్తి హక్కుకు సంబంధించి బిల్లు ప్రభావం అల్పసంఖ్యాకవర్గాలలోని కొన్ని తరగతులవారిపై ఏ విధంగా ఉంటుందో వివరించమని శ్రీ అంధోని చేసిన కొన్ని వ్యాఖ్యలను రికార్డునుండి తొలగించాలని పలువురు సభ్యులు గట్టిగా కోరారు. ఆ వ్యాఖ్యలపట పలువురు సభ్యులు ఆగ్రహావేశాలతో ఆక్షేపణ తెలిపారు. ఆ తరువాత మెజారిటీసభ్యుల అభిప్రాయం ప్రకారం ఆ వ్యాఖ్యలను రికార్డునుండి తొలగిస్తున్నట్టు స్పీకర్ ప్రకటించారు.

అల్పసంఖ్యాకవర్గాల హక్కులకు భంగం కలుగుతుందనే అంధోనకు ఆస్కారమేలేదని ప్రధాని ఇందిరాగాంధీ ప్రకటించారు. దిక్కులేనివారి హక్కుల రక్షణకు సర్వదా తమ పార్టీ నిలబడుతూ వచ్చినదని ప్రధాని అన్నారు.

పలువురు కాంగ్రెస్‌సభ్యులకు బాధకలిగించే ఆంధోని వ్యాఖ్యను రికార్డునుండి తొలగించాని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి రాజ్‌బహదూర్ కోరారు.

[illegible] శ్రీయుతులు ఆంధోని, ఎస్.ఎన్ మిశ్రా (ప్రజాం) ప్రభృతులు స్పీకరుకు చెప్పినట్టు కనిపించినది.

"విభజించి పాలించు" అనే బ్రిటిష్ పాలకుల విధానంలాంటిదే ఆ వ్యాఖ్యలని పేర్కొంటూ పలువురు అధికారకాంగ్రెస్ సభ్యులు అభినందపూర్వకంగా తమ అభిప్రాయాన్ని అరుదు ప్రకటించారు.

ప్రత్యేక రాష్ట్రం మినహా మరో మార్గం లేదు

గౌతులచ్చన్న ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 28

స్వతంత్రప్రాప్తి ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం మినహా మరిదేనికి అంగీకరించబోదని పారి రాష్ట్రీయ అధ్యక్షుడు శ్రీ జి లచ్చన్న నేడిక్కడ స్పష్టంచేశారు.

తెలంగాణా సమస్య పరిష్కారం పేరిట వినవస్తున్న ప్రతిపాదనలు "ఆంధ్ర తెలంగాణా ఉభయ ప్రాంతాల ప్రజలను వంచించడం మినహా మరేమీ కాదు" అని శ్రీ జి లచ్చన్న అన్నారు.

"ప్రత్యేక రాష్ట్రం మినహా మరేమీ తెలంగాణా ప్రజలకు సంతృప్తి కలిగించబోదు" అని ఆయన అన్నారు.

రాష్ట్ర శాసన సభ సమావేశాలు జరుగుతున్న కాలంలో సభకు తెలుపకుండా రాష్ట్రపతిపై ఒత్తిడి తెచ్చి సంబంధించిన ఎత్తుగడలను పురస్కరించి ప్రత్యేక రాష్ట్ర ప్రతిపత్తులు చర్చించడం "ద్రోహం" అని ఆయన అన్నారు.

సమస్యలను పరిష్కరించడానికి "తెలంగాణా కొందరి వ్యక్తిగత ఆస్తికాదని" ఆయన అన్నారు.

ఢిల్లీలో ప్రస్తుతం జరుగుతున్న చర్చలపై వ్యాఖ్యానించడానికి తెలంగాణా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కొండాలక్ష్మణ్ నేడు నిరాకరించారు.

ఇటీవల కాలంలో జరిగిన వివిధ ఎన్నికలతో ఇన్ సైరిని తెలంగాణా ప్రజలు అభివృద్ధిచేయలేదు గనుక వారికి ప్రాతినిధ్యం వహిస్తున్నట్టుగా చెప్పుకొనే హక్కు నైతికంగా తనకు లేదని ఆయన అన్నారు.

కొత్త ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డికి జన్మదిన సందర్భంగా గవర్నర్ శ్రీ ఖండూభాయ్ దేశాయ్ తదితరులు శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం

గంగానదిపై బోటు తలక్రిందులై 80 మంది మృతి

మాంఘీర్, జూలై 28 (పి. టి ఐ)

మాంఘీర్ సమీపంలోని సీతారామ్‌పూర్ గ్రామంవద్ద గంగా నది పరదలలో నిన్న ఒకబోటు తలక్రిందులుగా పలువురు స్త్రీలతోసహా 80మంది కార్మికులు దుర్మరణం పాలైనట్టు ఆ గ్రామ పంచాయతి అధ్యక్షుడు శ్రీ చంద్రశేఖరి ఆజాద్ తెలుపుతున్నారు.

సీతారామ్‌పూర్ గ్రామానికి రాబాలని సుమారు 100 మంది కార్మికులు సాకారీపూర్ గ్రామం నుంచి బోటులో బయలుదేరారు. ఆ బోటు చిన్నపోలి వద్దకు వచ్చేసరికి పెనుగాలిలో చిక్కుకొని తలక్రిందులైనది. దృఢ కాయులైన పురుషులు కొందరు ఈదుకొంటూ ఒడ్డుకు చేరారు. ఇప్పటికిఆరు మృతదేహాలు బయటికితీసారు.

గెరిల్లాల దాడిలో 120 మంది పాక్ సైనికుల మృతి

అగర్తలా, జూలై 28 (యు ఎన్ ఐ)

బంగ్లాదేశ్ తూర్పు ప్రాంతంలో గత శని ఆదివారాలలో ముక్తిఫౌజ్ గెరిల్లాలు జరిపిన దాడులలో 120 మంది పాక్ సైనికులు మరణించారు.

గత శనివారంనాడు సిల్హట్‌జిల్లా సవగాన్‌లో ఒక పాఠశాల ఆవరణలో 82 మంది సైనికాధికారులు సమావేశమై వ్యూహాన్ని ఎత్తుగడలను రూపొందించుకుంటున్న సమయంలో గెరిల్లాలు ఈ పాఠశాలను ముట్టడించి బెత్తాలతో విసిరి ఈ అధికారులనందరినీ తుదముట్టించారు.

ఢిల్లీ చర్చలపై అసెంబ్లీలో ప్రస్తావన

వాయిదా తీర్మానానికి అనుమతి నిరాకరణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 28

తెలంగాణా సమస్యపై ఢిల్లీలో జరుగుతున్న చర్చలనుగూర్చి వచ్చిన వాయిదా తీర్మానాన్ని అనుమతించడానికి స్పీకర్ సంజీవరెడ్డి నిరాకరించారు.

మధ్యాహ్నం ఒక్కసమయం తెలంగాణా సమస్యపై ఢిల్లీలో చర్చలు జరపడంలో నిరాశకలుగుతూ ఉన్నారని, జాతీయ నగరంలో లేకపోవడం, అసెంబ్లీకి హాజరుకాకపోవడంతో రాష్ట్రపాలన దెబ్బతింటున్నదని శ్రీ ఆర్. సుధాకర్, వాయిదా తీర్మానం ప్రవేశపెట్టారు చెప్పారు.

శ్రీ మహమ్మద్ అలీ ఎవరికీ సమాధానం ఎంతో ముఖ్యమైన అంశమని శ్రీ టి పుచ్చపోతులు రావు అన్నారు. ఢిల్లీలో చర్చల పరిణామాన్ని గూర్చి అభిప్రాయ భేదాలుండనవసరం లేదని స్పీకర్ అన్నారు.

సభ్యులు పెర్కొన్న అభిప్రాయాలను కింద సంగ్రహాన్ని ఆమోదించవచ్చు అనే అంశాన్ని స్పీకర్ పరిశీలిస్తాం అన్నారు.

ఢిల్లీ చర్చలు అందరికీ సంతోషించిన సమస్య దీనిని ఏ రూపంలో చర్చించవచ్చునో సభ్యుల పరిశీలించాలని స్పీకర్ అన్నారు.

సభా సమావేశాలు జరుగుతున్నప్పుడు, మంత్రులు, శాసనసభ్యుల ఢిల్లీ పర్యటన సభకు తెలపకపోవడమేనని శ్రీ గోపు అభిప్రాయ పడ్డారు.

ఢిల్లీ చర్చల నమ్మకాలలో పోలీసు కాల్పులలో ఇద్దరు మరణించడం అన్న అంశం పెట్టిన సంగతం పరిశీలనలో జరుగుతున్న అంశాలను వివరణ ప్రకటనా త్రిసభ్య కమిటీ రావు సభ ముందు వాకౌట్ చేసారు

హత్యలు, హింసాచర్యల నివారణకు అన్ని పార్టీల సహకార ఆవశ్యకత

లోక్‌సభలో ప్రధాని ఇందిర ప్రకటన

న్యూఢిల్లీ, జూలై 28 (యు ఎన్ ఐ)

హత్యలు, హింసా చర్యలను నిర్మూలించే విషయమై సిద్ధాంత పరమైన భేదాలతో నిమిత్తం లేకుండా అన్ని రాజకీయ పార్టీల ఐక్యంగా వ్యవహరించాలని నేడు లోక్‌సభ ప్రశ్నల సమయంలో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ అన్నారు.

ఇటీవల కలకత్తాలో మార్క్సిస్టు కమ్యూనిస్టు నాయకుడు జ్యోతిబసుతో ప్రధాని జరిపిన సంప్రతింపులగురించి హిరన్‌ముఖర్జీ వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ లాంఛనంగా కొన్ని నిముషాలు మాత్రం తమ సంప్రతింపులు నడిచాయని అన్నారు

పశ్చిమబెంగాల్‌లో హింసా చర్యలను అంతమొందించడానికి ఆంధ్ర రాష్ట్రాన్ని రాబట్టడమే మన లక్ష్యమని ఒక పశ్చిమ బెంగాల్‌లోనే కాక పూర్తి దేశంలో నేడు ప్రత్యేక పరిస్థితి నెలకొని ఉన్నదని అందుపల్ల సిద్ధాంతాలు అభిప్రాయాలలో కల విభేదాలతో నిమిత్తం లేకుండా అంతా దేశ ప్రయోజనాలకు సంబంధించిన విషయాలలో కలసికట్టుగా వ్యవహరించాలని తమ మంత్రివర్గ సహచరులు పట్టుబట్టినప్పుడు విజ్ఞ విని తాము సమర్థించుతున్నామనీ ఆమె అన్నారు.

పశ్చిమబెంగాల్‌లో హత్యలు హింసా చర్యలను అంతమొందించాలని నిరంతరంగా కోరుతున్న పార్టీలలో ఒకటి హత్యాంతం ఆచరణలో ప్రభుత్వానికి సాధారణ పరిస్థితులను నెలకొల్పడానికి తోడ్పడుటం లేదని ప్రధాని అన్నారు.

కలకత్తాలో రాజకీయపార్టీలతో ఒక

(మిగతా 2వ పేజీలో)

ముఖ్యమంత్రి జన్మదినోత్సవం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 28

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి నేడు తన 62వ జన్మదినోత్సవాన్ని నిరాడంబరంగా జరుపుకున్నారు.

ఉదయమె పూజా కార్యక్రమాలు ముగించుకొని ప్రధానపత్రికలు చేరుకొనగానే అన్ని పార్టీలకు చెందిన శాసన సభ్యులు శ్రీ బ్రహ్మానందరెడ్డిని ఆయన జన్మదినోత్సవం సందర్భంగా అభినందించారు

ముఖ్యమంత్రి నివాస గృహమైన ఆనంద నిలయానికి ఉదయానే అనేకమంది వచ్చి తమ అభినందనలు తెలియజేశారు.

నేడు ముఖ్యమంత్రి ఏ బహిరంగ సభలోనూ పాల్గొనలేదు.

భవిష్యత్తులో రాష్ట్రనాయకులుగా జె.వి, జలగం అవకాశాల గురించి ఊహాగానాలు

న్యూఢిల్లీ, జూలై 28 (పి టి ఐ).

ఢిల్లీలో జరుగుతున్న చర్చల విషయం ఏమాత్రం బయటికి పొక్కకుండా జాగ్రత్త పడ్డ కేంద్రనాయకులు తెలంగాణా నాయకుల ఈ విషయంలో మౌనంగా ఉంటున్నప్పటికీ బ్రహ్మానందరెడ్డి వదనినుండి వైదొలగేపక్షంలో ఆయనతరువాత ముఖ్యమంత్రిగా ఎన్నికకావడానికి అవకాశం ఉన్న వ్యక్తులుగా ఉప ముఖ్యమంత్రి జె. వి. నరసింగరావు, హోమ్ మంత్రి శ్రీ జలగం వెంగళరావుగార్ల పేర్లు వినవస్తున్నాయి.

ప్రధాని ఇందిరాగాంధీని నిన్నటలనే ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డిని ముఖ్యమంత్రి పదవినుండి ఎట్టిపరిస్థితులలోనూ తొలగించి రాష్ట్రంలో పార్టీ వ్యవస్థకులోబడి ఇక్కడ మకాంవేసి తమ ప్రచారకార్యక్రమాలను కొనసాగిస్తారు

అవసరమైనప్పుడు సంప్రదించడం కోసం మరికొన్ని రోజులు ఇక్కడే ఉండాలని డాక్టర్ చెన్నారెడ్డిని కేంద్ర నాయకులు కోరినట్టు కూడా తెలిసినది. బ్రహ్మానందరెడ్డితో చర్చలు జరిపిన తరువాత ప్రధాని తిరిగి డాక్టర్ చెన్నారెడ్డితో చర్చించనున్నారు.

ఆంధ్ర ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డితో శని ఆదివారాలలో ఏదో ఒక రోజున ప్రధాని ఇందిర ఈ విషయం చర్చించనున్నారు

ధూనంస్కారిజల ఉపసంఘంలో సభ్యుడైన శ్రీ బ్రహ్మానందరెడ్డి ఉపసంఘపు సమావేశంలో పాల్గొనడానికి శని ఆదివారాలలో ఇక్కడికి రానున్నారు.

బంగ్లాదేశ్ సమస్యసుఖాంతం, ఏకీకృత సంఘర్షణగా చిత్రించే యత్నాలు

సమస్యలో కొన్ని దేశాలు తీసుకుంటున్న వైఖరిని ప్రతిఘటించగలమని స్వరణ్‌సింగ్ ప్రకటన

న్యూఢిల్లీ, జూలై 28 (యు ఎన్ ఐ, పి టి ఐ)

బంగ్లాదేశ్ సమస్యపై భారతదేశం నిగ్రహం పాటిస్తుందని, చెప్పడంద్వారా భారత పాకిస్తానులను ఒకే విధంగా పరిగణించడానికి కొన్ని దేశాలు యత్నిస్తున్నాయనీ ఇది కేవలం "అవాంఛనీయమైన" ధోరణి అని విదేశాంగ మంత్రి స్వరణ్‌సింగ్ నేడు రాజ్యసభలో వివరించారు

ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ ఆ విధంగా యత్నించలేదని శ్రీ ఎల్ కె ఝా ప్రశ్నకు సమాధానమిస్తూ స్వరణ్‌సింగ్ చెప్పారు.

కొన్ని దేశాల ఒత్తిడిరంగంగాను రహస్య పత్రాలద్వారానూ ఆ విధంగా యత్నించాయి. ఆ ప్రయత్నాలు మన అభిప్రాయం తెలిపామని ఆయన చెప్పారు అయితే ఆ దేశాలపేరును వెల్లడించడానికి ఆయన నిరాకరించారు

బంగ్లాదేశ్ సమస్యను భద్రతా మండలిలో చర్చించాలని ప్రభుత్వం సంకల్పించలేదని. ఆ సమస్యపై చర్చ జరపడానికి భద్రతా మండలి సమావేశాన్ని ఏర్పాటు చేయవలసిందిగా ఉథాంట్‌కు రాసినూ చేయలేదని విదేశాంగమంత్రి చెప్పారు

అసలు అసమస్యే మౌలికంగా పాకిస్తాన్ ప్రభుత్వానికి బంగ్లాదేశ్ ప్రజలకూ సంబంధించినది: మనదేశం వచ్చిన సుమారు 70 లక్షల మంది శరణార్థులు తిరిగి స్వదేశం వెళ్ళేందుకు బంగ్లాదేశ్‌లో అనుకూల పరిస్థితి కల్పించాలనే భారత ప్రభుత్వ అభిమతమని శ్రీ స్వరణ్‌సింగ్ చెప్పారు

భారత పాకిస్తానుల మధ్య సంఘర్షణ చిత్రించే యత్నాలను పత్రికలద్వారానీ, అధికారికంగా యత్నించే దేశాలపట్ల చక్కగా స్పందించనక్కరలేదని స్వరణ్‌సింగ్ ప్రకటించారు దానితో బంగ్లాదేశ్ గురించి సమస్యను ముడిపెట్టకూడదని శ్రీ గుర్రపాడ సామిని మంత్రికోరారు

శరణార్థుల సమస్య విషయంలోనే సమతిపరిశీలనలనుసరించి మాట్లాడినూ వచ్చినది బ్యాంకాక్ సమితి సభ్యులకు చెందిన ప్రతినిధులు కొందరు అటు బంగ్లాదేశ్‌లోను ఇటు మనదేశంలోనూ ఉన్నారు ఉథాంట్ విజ్ఞప్తిని పురస్కరించుకొని వివిధ దేశాలు పంచిన సహాయాన్ని అందజేయడమే వారి పని. అంతకుమించి వారే కార్యక్రమాన్ని నిర్వహించే పిలుపులేదు. తిరిగి స్వదేశం చేరవలసినదిగా శరణార్థులకు సమితి పరిశీలకులు నచ్చజెప్పగలరనే సూచన వచ్చినది పాకిస్తాన్‌దళాల వంటి ఒక చెప్పుపేల సంఖ్యలో శరణార్థులు వస్తుంటే ఆ పరిశీలకులను పంపి ప్రయోజనంలేదనీ, బంగ్లాదేశ్‌లో మామూలువంతగా పరిస్థితి మారడానికి కృషి చేయడమే సరియైన మార్గం అని స్పష్టంచేసామని శ్రీ స్వరణ్‌సింగ్ చెప్పారు.

వ్యవసాయ భూముల నికరాదాయ వివరాల సేకరణకు కమిషన్

ప్రభుత్వం త్వరగా పరిశీలిస్తున్నట్టు ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి వెల్లడి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 28

వివిధరకాల వ్యవసాయ భూముల నుండి లభించే నికరాదాయం గురించిన వివరాలు సేకరించేందుకు కమిషన్‌ను నియమించే సమస్యను రాష్ట్ర ప్రభుత్వం త్వరగా పరిశీలిస్తుంది

రాష్ట్రంలో అనేక రకాల మాగాణి భూములు సాగులో ఉన్నభూములు మెట్ట భూములు ఉన్నాయని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి విధానసభలో భూకమతాలపై గరిష్ఠ పరిమితుల చట్టం సవరణ బిల్లుపై జరిగిన చర్చకి సమాధానమిస్తూ అన్నారు.

ప్రతిరకానికి చెందిన భూమినుండి లభిస్తున్న నికరాదాయం గురించి వివరాలు సేకరించేందుకు ఒక కమిటీని లేక కమిషన్‌ను నియమించాలని తాను యోచిస్తున్నానని అయన తెలిపారు. ఈ ప్రతిపాదనపై సవివరాలు హర్షం ప్రకటించగా కమిషన్ నియమించే సమస్యను ప్రభుత్వం త్వరగా పరిశీలిస్తుందని ముఖ్యమంత్రి చెప్పారు.

ఈ కమిషన్‌లో అన్ని పార్టీలకు చెందిన వారు ఉంటారని శ్రీ బ్రహ్మానందరెడ్డి హామీ ఇచ్చారు. కమిషన్ సేకరించే సమాచారం చాలా విలువైన దవుతుందని అయన అన్నారు

అసలు వివరాలు సేకరించిన పక్షంలో ఆ తరువాత కార్యక్రమం గురించి నిర్ణయించవచ్చు. అని శ్రీ బ్రహ్మానందరెడ్డి

(మిగతా 2వ పేజీలో)

3వ తేదీన గవర్నర్ వరంగల్ ప్రయాణం

హైదరాబాద్, జూలై 28

ఆంధ్రప్రదేశ్ గవర్నరు. ఆగస్టు 3వ తేదీఉదయం హైదరాబాదునుండి కాజీపేట వెళ్తారు 4వ తేదీ సాయంత్రం రాజధానికి తిరిగి వస్తారు.

అదిలాబాద్ జిల్లా గ్రామంలో హత్య

(ఆంధ్రభూమి విలేకరి)

హైదరాబాద్, జూలై 28

అదిలాబాద్ జిలాలోని బాబాపూర్ గ్రామంలో నిన్న ఒక తెరుపుగుచున పోతున్న వ్యక్తిని 10 మంది వ్యక్తులు మారణాయుధాలతో ఎదుర్కొని వంచి వేసినట్లు వేడిక్కడ అందిన వార్త లు తెలియజేశాయి.

రష్యా, అమెరికాల అహంభావ ప్రదర్శనవల ప్రపంచశాంతికి హాని

హాంగ్‌కాంగ్, జూలై 28 (పి పి)

అమెరికా రష్యా ఈ రెండు అగ్రరాజ్యాల అహంభావం మూలంగానూ, ఈ అహంభావ ప్రదర్శనకై ఈ రెండు అగ్రరాజ్యాలు పడుతున్న పోటీవలనూ ప్రపంచశాంతికి ప్రమాదం ఏర్పడుతుందని చైనా ప్రధాని చౌ-ఎన్-లై అన్నారు

ఈ రెండు అగ్రరాజ్యాలు ప్రదర్శించే అహంభావాన్ని వెనుకబడిన దేశాలలోనూ పరిమాణ దేశాలలోనూ స్వేచ్ఛగా చూడవచ్చునని అమెరికా అంతరిక్ష సభ్యులు పేరుతో వచ్చేవారు ఈ దేశాలలో కోరే ప్రత్యేక ప్రతిపత్తులు సాయాలూ ఇవి దీనికి ఉదాహరణలని లాస్ ఎంజిలెస్‌కు వచ్చిన కొందరు అమెరికన్ విద్యార్థులతో అన్నారు.

రష్యా, అమెరికాల అహంభావ ప్రదర్శనవల ప్రపంచశాంతికి హాని

హాంగ్‌కాంగ్, జూలై 28 (పి పి)

అమెరికా రష్యా ఈ రెండు అగ్రరాజ్యాల అహంభావం మూలంగానూ, ఈ అహంభావ ప్రదర్శనకై ఈ రెండు అగ్రరాజ్యాలు పడుతున్న పోటీవలనూ ప్రపంచశాంతికి ప్రమాదం ఏర్పడుతుందని చైనా ప్రధాని చౌ-ఎన్-లై అన్నారు

ఈ రెండు అగ్రరాజ్యాలు ప్రదర్శించే అహంభావాన్ని వెనుకబడిన దేశాలలోనూ పరిమాణ దేశాలలోనూ స్వేచ్ఛగా చూడవచ్చునని అమెరికా అంతరిక్ష సభ్యులు పేరుతో వచ్చేవారు ఈ దేశాలలో కోరే ప్రత్యేక ప్రతిపత్తులు సాయాలూ ఇవి దీనికి ఉదాహరణలని లాస్ ఎంజిలెస్‌కు వెళ్ళిన కొందరు అమెరికన్ విద్యార్థులతో అన్నారు.

పంచాంగం

గురువారం జూలై 29

స్వ సిద్ధి శ్రీ బాంధవాన విరోధికృత్‌నామ సంవత్సర శ్రావణ శుక్ల నవమి రాత్రి గం 3-35 నిం॥ వరకు తదుపరి అష్టమి చిత్ర రాత్రి గం 3-38 నిం॥ వరకు తర్వాత స్వాతి వర్జ్యం. ఉదయం గం 9-41 నిం॥ నుండి గం 11-28నిం॥ వరకు

దినమంతయూ సర్వసాధారణముగా శుభము

ఉదయము ప్రయాణములకు, ఉద్యోగ ప్రయత్నములకు, స్వీకృతులేవన్‌కు శీఘ్రరంగ సంబంధ విషయములకు, గృహవసతియందు మార్పులకు, వ్యాపార సంబంధ విషయములకు శుభము.

మధ్యాహ్న సాయంసమయములు వ్యాపారపు ఒప్పందములకు, గృహముల భూములు కొనుగోలుచేయుటకు ప్రయాణములకు, ఉద్యోగ ప్రయత్నములకు స్వీకృతులేవన్‌కు. బహిరంగ సభలకు శుభము.

ఆంధ్రభూమి

గురువారం, 29 జూలై 1971

జపాన్ సంస్థ ప్రతిపాదన

జపాన్‌కుచెందిన సుప్రసిద్ధ పారిశ్రామికసంస్థ మిత్సుబిషి కొన్ని పరిశ్రమలను మనదేశానికి తరలించడానికి కొత్తవాటిని ఇక్కడ ఉమ్మడిగా స్థాపించడానికి, ఇక్కడ ఏర్పాటు చేసుకున్న పారిశ్రామిక విభాగాలలో ఉత్పత్తి అయిన సరుకు ఎగుమతిలో తోడ్పడటానికి సంసిద్ధతను ప్రకటించి గడచిన ఏప్రిల్ నెలలో ఈ సంస్థ తాలూకు ఆర్థిక నిపుణుల బృందం ఒకటి మనదేశాని సందర్శించి ఇక్కడ ఏయేరంగాలలో ఉమ్మడి పరిశ్రమలను ఏర్పాటు చేయడానికి అవకాశం ఉన్నదో పరిశీలించినది. సమగ్రమైన నివేదిక ఒకటి సిద్ధపరచినది.

ఈ బృందం సిఫార్సుల ప్రకారం పెట్రోకెమికల్స్, యంత్ర పరిశ్రమ, ఖనిజ పరిశ్రమలలో ముఖ్యంగా విశేషావకాశాలు ఉన్నట్టు తేలినది అందుకు నిర్దిష్టమైన ప్రతిపాదనలు కూడా బృందం సూచించినది.

భారతదేశంలో ఉమ్మడిగా పారిశ్రామిక సంస్థలను ఏర్పాటు చేయడానికి జపాన్ ఐదేవలి వరకు శ్రద్ధచూపలేదు. అందులో కొంత మనవల్ల లోపంకూడా లేకపోలేదు. మన ప్రణాళికాభివృద్ధి శాఖలను నిర్వహిస్తున్న అధికారులూ, నాయకులూ ఎంతసేపూ పాశ్చాత్యదేశాలవైపే దృష్టి ప్రసరించి, వారి పొత్తుకోసం తాపత్రయపడ్డారేతప్ప, కొలంబో ప్రణాళికవంటి పథకాలు చెప్పుకోడానికి ఉన్నప్పటికి పారిశ్రామికరంగానికి సంబంధించినంతవరకు జపాన్ వంటి ఆసియాదేశపు సహకారం కోసం పెద్దగా ప్రయత్నించలేదు. ఆ దేశాలకు కూడా మనమంటే కొంత చిన్నచూపు ఉన్నట్టుగా తోస్తున్నది.

దీనికితోడు ప్రభుత్వ విధానాలు వారికి బెదురు కలిగించి ఉండాలి. కలిగించినట్టు మిత్సుబిషి నిర్వాహకులలో ఒకరైన నినిచి నకగావ వెల్లడించారుకూడా. సోషలిజం నినాదాలు వాంని ఎక్కువ కలవర పెట్టలేకపోయినా 14 బ్యాంకులను ఋణాలలో జాతీయంచేస్తూ ప్రభుత్వం తీసుకున్న చర్య తప్పక వారిని జంకే టట్టుచేసినది విదేశీ పెట్టుబడులకు వాతావరణం సుముఖంగా లేదన్న భావం వారిలో కలిగించినది

ఈ వాతావరణంలో ఢిల్లీలో లఘుపరిశ్రమలపై ప్రపంచ సభ జరగడం ఒకవిధంగా మనకు లాభదాయకమైనది ఈ సభలలో పాల్గొనడానికి వచ్చిన ప్రతినిధి వర్గాలు ఇక్కడి పరిస్థితులను అధ్యయనంచేశారు. వారిని ముఖ్యంగా ఆకర్షించినది గడచిన రెండున్నర దశాబ్దాల కాలంలో మన దేశంలో పారిశ్రామికరంగం సాధించిన ప్రగతి. అభివృద్ధి చెందిన దేశాలతో పోలిస్తే మనం సాధించినది ఘనంగా లేకపోయినా. మనమంటే చిన్నచూపు ఉన్న వారికి ఇది నిజంగానే ఆశ్చర్యజనకంగా ఉండకతప్పదు. జపాన్ ప్రతినిధి వర్గాన్నికూడా ఇది బాగా ఆకర్షించినది.

దీనికితోడు దేశంలో రాజకీయ సుస్థిరత. మరొక ముఖ్య ఆకర్షణ. అటు పశ్చిమానియాలోనేమి. ఇటు దూరప్రాచ్యంలోనేమి పారిశ్రామికాభ్యున్నతికి అనువైన ప్రశాంత పరిస్థితులు ఎక్కడా లేవు. పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో అశాంతిఉన్నా మొత్తం మీద మన దేశంలో సుస్థిరత, ప్రశాంతత ఉన్నాయి. ఇటీవలి అర్ధాంతర ఎన్నికలలో శ్రీమతి ఇందిరాగాంధీకి తిరుగులేని మెజారిటీ లభించడం ఈ సుస్థిరతకు మరింత దోహదం చేకూరుస్తుందన్న నమ్మకం విదేశీయులకు కలిగించినది.

మరొకటి ఇక్కడలభించే సౌలభ్యాలు. భాగస్వామ్యంవహించడానికి మన దేశంలో అనుభవజులైన పెట్టుబడిదారులు సిద్ధంగా ఉన్నారు. ముడిపదార్థాలు అందుబాటులో ఉన్నాయి. మానవశక్తి వినియోగం అధికంగాఉండే పరిశ్రమలలో ఉత్పత్తి వ్యయం తక్కువగాఉండే అవకాశాలు ఉన్నాయి. కారణం కార్మికులు పెద్ద సంఖ్యలో అందుబాటులో ఉండటం. కూలీరేటు తక్కువగా ఉండటం వీటన్నిటినీమించి వినియోగవసువులకు దేశంలోనే కావలసినంత గిరాకీ ఉండటం. సాంకేతిక నైపుణ్యం ఉన్నత స్థాయిలో ఉండటం. సుశిక్షితులైన ఇంజనీర్లు కావలసినంతమంది ఉండటం కూడా ఆకర్షణలు.

ఈ కారణాలన్నిటిని ఆ బృందం పేర్కొన్నది. కొన్ని పరిశ్రమలను పేర్కొన్ని వాటిలో సహకారానికి సంసిద్ధతను వ్యక్తపరచినది ఇది మనకు చక్కని అవకాశంఅనడంలోసందేహంలేదు

మనదేశం ఇంకా విదేశ సహకారం పూర్తిగా లేకుండా పారిశ్రామికాభివృద్ధి సాధించగల స్థితికి రాలేదు. కొన్ని రంగాలలోమనం స్వతహాగా అన్నివసులు సాధించుకోవచ్చు. కాని పారిశ్రామిక పరిశోధన విషయంలో మనం నిజంగా వెనుకబడి ఉన్నాము అందుచేత విదేశీసహకారం ఇంకా అవసరమవుతున్నది.

అంటే విదేశీసహకారంపై ప్రతిదానికి ఆధారపడే మన స్వతంత్రాన్ని నమర్థించడం ఉద్దేశ్యంకాదు. కాని మనదేశానికి జపాన్ పద్ధతులు అనుకూలంగా ఉంటాయి. పారిశ్రామిక రంగంలో. ప్రత్యేకించి లఘు పారిశ్రామిక రంగంలో జపాన్ ఈ నాడు అమెరికాను సైతం వెనుకబడవేసే విధంగా ఉన్నది. కనుక శీఘ్రగతిని పారిశ్రామికాభివృద్ధిని సాధించడానికి తద్వారా దేశ సంపదను అభివృద్ధి పరచుకోడానికి జపాన్ సహకారాన్ని వాడుకోవచ్చు. అయితే క్రమంగా వారిపై ఆధారపడటం తగ్గేవిధంగా ఏర్పాట్లు చేసుకునే విషయంలో జాగ్రత్త పడటం అవసరం.

గౌలిగూడలో సంగీత సభ

హైదరాబాద్ జూలై 28

స్థానిక 'గురువారి మండలి' ఆధ్వర్యాన ఇటీవల గౌలిగూడలోని 'రఘు నివాస్'లో సంగీత సభ జరిగింది. విధాన పరిషత్తు మాజీ సభ్యుడు శ్రీ వై.ఎస్ రావు అధ్యక్షత వహించారు

ప్రముఖ మురళీ విద్వాంసుడు డాక్టర్ ఎస్. డి పార్వతీకర్ వేణుగానాన్ని వినిపించారు స్వర కాల్పనిక పద్ధతిలో అమెరికానుండి ఇక్కడికి వచ్చిన డాక్టర్ పార్వతీకర్ నిరంతరం శాస్త్ర రంగంలో మునిగి తేలుతూ ఉన్నప్పటికి సంగీతం పట్ల తన అభిమానం, అభిరుచిని విడనాడక పోవడం విశేషం

వేణు వాద్య నిపుణుడు శ్రీ ఐ. రామాచారి 'అహిర భైరవ' రాగంలో మురళీ స్వనం వినిపించారు ప్రముఖ వీణగాన నిపుణుడు శ్రీ డి ఆమెల్ మర్గాని, శ్రీ రామాచారి అనుసరించారు. ప్రఖ్యాత తబలా వాద్యకారుడు శ్రీ డి. శంకర్‌రెడ్డి తబలా వాయించారు.

శ్రీ పద్మేంద్ర 'ఆశత్' 'తోడి' రాగాలలో గాత్ర సంగీతం వినిపించారు. శ్రీ గౌరాంగ్ కోడికల్ తబలా వాయించారు

ప్రధాని ప్రకటన

(1వ పేజీ తరువాయి)

వైపు సంప్రతింపులు జరుగుతుండగా మరొకవైపు ఒక రాజకీయపార్టీ బంద్‌కు పిలుపు ఇచ్చినమాట నిజమేనా అని ఏ ఆర్ మన్సీ ప్రశ్నించారు. ఈ పార్టీ బహిరంగంగా హింసా చర్యలను ప్రోత్సహించుతున్నందున ఈ ప్రమాదాన్ని ఎదుర్కొనడానికి ప్రభుత్వ ఏమైనా చర్యలను తీసుకున్నదా అని ఆయన అడిగారు

సంప్రతింపులు కొనసాగుతున్న దృష్ట్యా తాము ప్రస్తుతం ఏమీ చెప్పదలచడంలేదని అన్నిరాజకీయపార్టీలు దౌర్జన్య చర్యలను అరికట్టడానికి తోడ్పడాలని తాము విజ్ఞప్తి చేస్తున్నామని హోం వ్యవహారాల సహాయమంత్రి పంత్ అన్నారు

వి గంగాదేవ్ వేసిన ప్రశ్నకు పంత్ సమాధానమిస్తూ ప్రస్తుతం ఏ రాజకీయ పార్టీని నిషేధించాలనే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని తెలిపారు. హింసాచర్యలకుదిగితే తీవ్రదండనలను ఎదుర్కొనడానికి అన్ని చోట ప్రతిఘటన దళాలను ఏర్పరచమని పోలీసులకు పశ్చిమ బెంగాల్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ప్రకారని ఆయన అన్నారు

ఈ ప్రతిఘటన దళాలలో హింసా చర్యలకు వ్యతిరేకించే ప్రజాసేవను చేయదలచే యువకులంతా చేరవచ్చని సమరసేన్ వేసిన ప్రశ్నకు పంత్ సమాధానమిచ్చారు

సంక్షేమనిధి కేసు వివరాలకోసం అసెంబ్లీలో సభ్యుల విఫలయత్నం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 28

ఆంధ్రప్రదేశ్ సంక్షేమ నిధి కేసుకు సంబంధించి పరికొంత సమాచారం సేకరించడానికి విధానసభలో నేడు ప్రతిపక్ష సభ్యులు యత్నించినప్పటికి ప్రయోజనం లేకపోయినది

విధానసభ ప్రశ్నోత్తరాల సమయంలో ఆంధ్రప్రదేశ్ ప్రసావనకువచ్చినది సభ్యులు అడిగిన ప్రశ్నలకు హోమ్ మంత్రి తరపున చేనేత వ్యవహారాల మంత్రి ఎ భగవంతరావు సమాధానమిచ్చారు

ఆ కేసుకు సంబంధించిన వివరాలు సేకరించడానికి ప్రతిపక్షసభ్యులలో ఒకరి తరువాత మరొకరు ఎంత యత్నించినప్పటికీ మంత్రి మాత్రం తమకులభించిన సమాచారాన్ని మాత్రమే పంచిపెట్టారు

మరింత లోతుకు పోవడానికి సభ్యులు యత్నించగా ఇక దానిపై చర్చకు స్పీకర్ బి పి సుబ్బారెడ్డి అనుమతించకుండా మరో అంశాన్ని పరిశీలనకు తీసుకున్నారు

దీనికి సంబంధించిన మంత్రి సభలో లేనందున, ఆయన వచ్చినప్పుడు తిరిగి ఈవిషయాన్ని పరిశీలనకు తీసుకోవాలనీ. లోగడ ఒక సందర్భంలో స్పీకరే ఈ పద్ధతికి అనుమతించారనీ ప్రతిపక్ష నాయకుడు శ్రీ ఎస్ రామచంద్రారెడ్డి అన్నారు

ఈ విషయాన్ని తరువాత పరిశీలించగలనని స్పీకర్ చెప్పారు

1661వ సంవత్సరం నుండి 1970 మార్చి 31వ తేదీవరకూ లాటరీలు నిర్వహించడంద్వారా ఆంధ్రప్రదేశ్ సంక్షేమ నిధివారు 32 లక్షల 64 వేల రూపాయలు సేకరించారని అంతకుముందు శ్రీయుతులు రామచంద్రారెడ్డి పి నరసింగరావు టి పురుషోత్తమరావుల ప్రశ్నకు సమాధానమినూ మంత్రి చెప్పారు

ఆరోగ్య వైద్య, విద్యా వినోద తదితర కార్యక్రమాలకు ఆ నిధినుండి ఆర్థిక సహాయం లభించినది ప్రసూతి శిశు సంక్షేమ కేంద్రాలు, బాలభవన్‌ల నిర్మాణం ఆసుపత్రులకు అంబులెన్స్ సౌకర్యం కల్పించడం అంగవికలురైన రాజాన కేంద్రాల హరిజన వాడలకు విద్యుచ్ఛక్తి సరఫరా మొదలైన కార్యక్రమాలకు ప్రధానంగా ఆ సహాయం లభించినది ప్రయివేటు సంస్థలు అధికారుల ద్వారానే ఆ లాటరీ టిక్కెట్లు అమ్మకం జరిగినదని. ఇతరరాష్ట్రాలలో ఎక్కడా అమ్మకానికి ఏజెన్సీలు లేవనీ కూడా మంత్రి తెలిపారు

శ్రీ రామచంద్రారెడ్డి కన్నడ నాట్యరంగ, విశ్వభారతి సొసైటీ కల్చరల్ లీగ్. ఆంధ్ర ప్రదేశ్ నాట్య సంఘం అడిక్కెట్ అమ్ముతున్నమాట వాటికి ఇన్సెంటివ్ ఇచ్చినమాట వాస్తవమేనా

దానికి సంబంధించిన సమాచారం తమకు తెలియదని మంత్రి సమాధానమిచ్చారు

సమాధానం దాటవేయడానికి మంత్రి యత్నిస్తున్నారని దానిమీదట శ్రీయుతులు రాఘవరెడ్డి మానిక్‌రావు ఆగ్రహావేశంతో అన్నారు

మంత్రికి ఆ సమాచారం తెలియకపోతే తాను ఆ వివరాల తలవగలనని వెంటనే శ్రీ రామచంద్రారెడ్డి అన్నారు కన్నడ నాట్యరంగంకు 12 లక్షలు. విశ్వభారతి సొసైటీ కల్చరల్ లీగుకు 5 లక్షల ఆంధ్ర ప్రదేశ్ నాట్యసంఘానికి ముప్పు లక్షల రూపాయలూ ఇచ్చినట్లు తమకు తెలిసినదని అది నిజమో కాదో తెలుసుకోవలసినదనీ శ్రీ రామచంద్రారెడ్డి కోరారు

శ్రీ యుత రామచంద్రారావు అనే ఐ ఏ ఎస్ అధికారిని అనిధి కార్యదర్శిగా నియమించినట్లు శ్రీమతి ఈశ్వరీబాయి ప్రశ్నకు సమాధానంగా మంత్రి చెప్పారు

ప్రశ్నోత్తరాల సమయంలో అన్ని అంశాలను చర్చించడం సాధ్యంకాదని దీనికి ఇప్పటికే చాలాసేపు పట్టినదనీ. సభ్యులు కూర్చోవాలనిస్పీకర్ అన్నారు

ఇదిచాలా క్లిష్టమైన విషయమనీ ఆ కేసులో ఉన్నవారిని కాపాడయత్నిస్తున్నారేమో తనకు తెలియదనీ శ్రీ సి విశ్వేశ్వరరావు అన్నారు

స్పీకర్: ఎవరినీ కాపాడే ప్రశ్నలేదు పరిశీలించవలసిన అంశాలు చాలా ఉన్నాయి. దెబ్బకుదా పెరగాలేదు అదే అసలు విషయం

ఆ కేసుతో ఇద్దరుమంత్రులకు ప్రమేయం ఉన్నట్టు ఒకపత్రికలో వార్త వచ్చినదనీ, ఆ ఇద్దరుమంత్రులూ ఎవరో తెలపాలనీ శ్రీ పురుషోత్తమరావు కోరారు. అవతలివారి లోని కొన్ని భాగాలను అనందర్భంలో ఆయన చదివి వినిపించారు

ఈ కేసులో దర్యాప్తు చేయవలసినదిగా సి. బి ఐ ని రాష్ట్ర ప్రభుత్వం కోరినదేమో తెలపాలని కూడా పురుషోత్తమరావు అన్నారు

అసలు ప్రశ్నకూ దీనికీ సంబంధం లేదని మంత్రి చెప్పారు

లాటరీ టిక్కెట్ అమ్మకంలో విద్యామంత్రి వి సి నరసింహారావు. ఇరిగేషన్ మంత్రి శ్రీ శీలంసిద్దారెడ్డి ఏజెంట్లుగా వ్యవహరించారా అని శ్రీ బ్రదీవిశాల్ పట్టి వచ్చారు

ఆ ప్రశ్నవల్ల శ్రీమతి విమలాదేవి అభ్యంతరం లేవనెత్తారు ఎవరిపేరైనా అసలు ఎందుకు తీసుకురావాలని ఆమె ప్రశ్నించారు

పేర్లు ప్రస్తావించినంత మాత్రాన ఏమీ జరగకోవడంలేదనీ దానినిగురించి ఏమీ అనుకోవలసిన పనిలేదనీ స్పీకర్ చెప్పారు.

తమ ప్రశ్నకు సమాధానం ఇవ్వలేదని శ్రీ బ్రదీవిశాల్ మళ్లీ లేవగా. ఆ మంత్రులు ఏజెంట్లు కారని మంత్రి సమాధానమిచ్చారు

ఇంకా అనుబంధ ప్రశ్నలు అడగడానికి పదుగురు ప్రతిపక్షసభ్యులు యత్నించినప్పటికీ, తాను వాటినీ అనుమతించదలచలేదని స్పీకర్ చెప్పారు

హోమ్ మంత్రి సభలోఉన్నప్పుడు ఈ విషయాన్ని పరిశీలనకు స్వీకరించాలని స్పీకర్‌ను శ్రీ రామచంద్రారెడ్డి కోరారు

బ్రహ్మానందరెడ్డి వెల్లడి

(1వ పేజీ తరువాయి)

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ప్రశ్నకు సమాధానంగా చెప్పారు

ఆ తరువాత సభవారు వాయిదా అమోదించారు. ఉపన్యాసకవద్దనున్న భూమి 1970 డిసెంబర్ 18, లేక 1971 జూన్ 1 వాటికి భూకమతాల గరిష్ఠ పరిమితుల చట్టంలోని పరిమితికన్న ఎక్కువగున్న పక్షంలో మిగులు భూమిపై ఆర్ డి ఓ. తీర్పులు జారీచేసే వరకు దానిని 1971 జూన్ 5న గాని ఆ తీర్పులగాని విధించకుండాను అన్యాక్రాంతం చేయకుండాను నిషేధించడం ఈ బిల్లుద్దేశం

1971 జూన్ 5 తరువాత జరిగిఅన్యాక్రాంతాలు చెల్లవని ఈ బిల్లు పేర్కొనుంది

అయితే జాతీయంచేసిన బ్యాంకుల భూములవలెనే సేవింగ్స్ బ్యాంక్ ఆఫ్ ఇండియా దాని అనుబంధ బ్యాంకులు ఇరిగేషన్ కాలువలు ఇవి ఈ చట్టంనుండి మినహాయించాలనికూడా ప్రతిపాదించారు.

స్వాధీనం చేసుకున్న భూమికి చెల్లించే నష్టపరిహారం మార్కెట్ విలువకన్నా ఎక్కువగా ఉంటే దానిని మార్కెట్ విలువకు పరిమితం చేయటానికికూడా ఈ బిల్లు అవకాశం కల్పిస్తుంది

చక్కెర మిల్లులు నిర్వహించే వాళ్ళ తోటలను చెరకుతోటలను ఇతరులు నిర్వహించబడే ప్రత్యేక షేతాలను (పక్క సంవర్ధక పొదివర్గీకరణ ఉన్ని పరిశ్రమ మున్నగు వాటికి సంబంధించినవి) స్వాధీనం చేసుకున్న పక్షంలో వాటివినియోగం తదితర విషయాలు నిర్ణయించిన పద్ధతిలో జరిగేందుకు కూడా ఈ బిల్లు అవకాశం కల్పిస్తుంది

నష్టపరిహారం విషయం ప్రసావించి రాష్ట్రంగాన్ని సవరించాలనే విషయాన్ని కేంద్రం తీవ్రంగా పరిశీలిస్తున్నదని రాష్ట్ర ప్రభుత్వం ఈప్రతిపాదనను గట్టిగా బలపరుస్తున్నదని ముఖ్యమంత్రి అన్నారు

చెరకుతోటలలోని మిగులు భూములను భూవనతిలేని పేదలకు పంచి పెటాలన్న సూచనను ప్రసావించి ఇటువంటి మిగులు భూముల పంపిణీ పద్ధతిని గురించి ప్రభుత్వం పరిశీలిస్తుందని ఆయన తెలియచేసారు

మహారాష్ట్రలో కరువు ఏర్పడిన ప్రాంతాలలో సహాయచర్యలకై విజ్ఞప్తి

న్యూఢిల్లీ జూలై 28 (యు.ఎన్ ఐ)

మహారాష్ట్రలో కరువు ఏర్పడుతున్న ప్రాంతాలకు సత్వర సహాయాన్ని అందించాలని అధికార కాంగ్రెస్ సభ్యుడు శ్రీ ఎ. జి కులకర్ణి నేడు రాజ్యసభ సమావేశంలో కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు

మహారాష్ట్రలో పలు జిల్లాల ప్రజలు త్రాగటానికి మంచినీరు దొరకక చాలా ఇబ్బందికి గురికావలసి వస్తున్నదని ఆయన తెలియచేశారు

అధిక వర్షాలవల్ల కటక్ జిల్లాలో 10వేల మందికి నిరాశ్రయం

కటక్, జూలై 28 (పి.టి ఐ)

అధిక వర్షాలవల్ల బ్రాహ్మణి భార్దువా నదులు పొంగిపొర్లగా కటక్ జిల్లాలోని దాదాపు పదివేలమంది నిరాశ్రయులైనారు

భూముల ఆక్రమణ నిర్మూలన బిల్లుపై అసంపూర్తి చర్చ

రెవెన్యూ సలహా కమిటీ పరిశీలన అనంతరం ప్రతిపాదించాలని ప్రతిపక్ష సభ్యుల వాదన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 28

ఆంధ్రప్రదేశ్ భూముల ఆక్రమణ నిర్మూలన (రెండవ సవరణ) బిల్లుపై నేడు విధానసభ అసంపూర్తి చర్చను జరిపినది

రెవెన్యూమంత్రి పి తిమ్మారెడ్డి ఈ బిల్లును ప్రతిపాదించారు ప్రభుత్వ భూములను ఆక్రమించిన వారిని త్వరితగతిన తొలగించి భూముల పంపకం కార్యక్రమాన్ని శీఘ్రంగావూ రిచేయడానికి వీలుగా ఈ బిల్లును ప్రతిపాదించినట్టు ఆయన తెలియచేశారు

ప్రభుత్వ భూములపై ఆక్రమణలను తొలగించే విషయంలో జిల్లాకలెక్టర్ తుది నిర్ణయాధికారి అని ఈ బిల్లు నిర్దేశించుతున్నది

ఎస్ వేమయ్య (కమ్యూ) ఈ బిల్లుపై వనంగినూ దీని నిబంధనలు ధనిక భూస్వాములకే చాలా అనుకూలంగా ఉన్నట్లు కన్పిస్తున్నాయని ప్రభుత్వం శీఘ్రంగా అవరివ్యాప్తంగాఉన్న భూముల ఆక్రమణ కేసులను పరిష్కరించాలని కోరారు జి వెంకటరెడ్డి (అధికార కాంగ్రెస్) రెవిన్యూ సలహా కమిటి ఈ బిల్లును పరిశీలించకముందే దీనిని విధాన సభలో ప్రతిపాదించడంపై తమ అసంతృప్తిని వ్యక్తంచేశారు భూముల ఆక్రమణ కేసులలో తుది పరిష్కార అధికారాన్ని జిల్లా కలెక్టర్లకు ఇవ్వడాన్ని ఆయన విమర్శించారు ఈ బిల్లు పరిశీలనను వాయిదా వేయించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరారు.

ఆర్ మహానంద (ఇం) ఈ బిల్లును వ్యతిరేకించారు

సి హెచ్ రాజేశ్వరరావు (కమ్యూ) రెవిన్యూసలహాకమిటివారిశీలనకు ఈబిల్లును పంపాలని కోరారు

ప్రభుత్వభూములను పేదలకు పంచడాన్ని శీఘ్రంచేయడానికి మాత్రమే ఈ బిల్లును ప్రతిపాదించడమైనదని బిలాకలెక్టర్ తీసుకొనే నిర్ణయాలపై అపీలుకు అవకాశాన్ని దీనిలో కల్పించామని రెవిన్యూమంత్రి తెలిపారు గ్రామస్థాయిలో ప్రభుత్వంలేదని గ్రామస్థాయి పరిపాలనా వ్యవస్థకు జీవంపోయడానికి ఆలోచిస్తున్నామని తహసిల్దారు తరచుగా గ్రామాలను సందర్శించాలని ప్రభుత్వం ఇటీవల ఉత్తర్వులు జారీ చేసినదని శ్రీ తిమ్మారెడ్డి అన్నారు.

స్పీకర్ బి పి సుబ్బారెడ్డి ప్రభుత్వం త్వరపడి ఈబిలును ఆమోదింపజేయరాదని సభ్యులు కోరుతున్నారని దీనిని ఉపసంహరించుకొనమంటున్నారని అనగా ప్రభుత్వభూముల ఆక్రమణను తొలగించాలనేదే ప్రభుత్వఆదుర్దా అని మంత్రి వివరించారు

ప్రతిపక్షసభ్యులు రెవిన్యూ సలహా కమిటి దీనినిపరిశీలించిన తర్వాతనే సభముందుకుతీసుకురావాలనికోరారు రెవెన్యూ మంత్రి ఈ అభ్యర్థనపై రేపు తమ అభిప్రాయాన్ని తెలుపుతామని అన్నారు.

రేపే ఆంధ్ర ప్రాంత కాంగ్రెస్ శాసన సభ్యుల సమావేశం

హైదరాబాద్ జూలై, 28 (యు ఎన్.ఐ)

తెలంగాణా సమస్యపై ఢిల్లీలో ప్రసుతము జరుగుతున్న చర్చలపట్ల ఉత్పన్నమైన పరిస్థితిని గురించి చర్చించేనిమిత్తం శుక్రవారంనాడు ఇక్కడి అధికార కాంగ్రెస్ శాసన సభ్యుల (ఆంధ్రప్రాంతం) సమావేశం జరుగుతుంది.

తక్కువఇంధనంతో నడిచే కారు ఇంజన్

టోక్యో, జూలై 28 (ఎ. పి)

తక్కువ ఇంధనంతో మామూలు ఇంజన్ల మాదిరి పనిచేసే కొత్తరకం కారు ఇంజన్‌ను జపానీస్ నిపుణులు తయారుచేశారు

కొత్త ఇంజను వీరోజ్ తక్కువ ఉష్ణోగతలోకూడా పనిచేస్తుంది ఈఇంజన్‌ను జపాన్ అంతటా విరివిగా వాడుతున్నారు ఈ ఇంజన్‌ను వాడడంవల్ల 30 శాతం గ్యాసొలిన్ మిగుల్చుతున్నారు.

రెండు ఏండ్లవరకు సెకండరీ గ్రేడ్ శిక్షణ నిలిపివేతకు నిర్ణయం

విధానసభలో మంత్రి భగవంతరావు ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ జూలై 28

1971-72 సంవత్సరంలో సెకండరీ గ్రేడ్ శిక్షణ పాఠశాలలలో అడ్మిషన్లను నిలిపివేయడం అవసరమని పబ్లిక్ ఇన్‌స్ట్రక్షన్ డైరెక్టర్ భావించుతున్నారని విద్యాశాఖ మంత్రిపదాన చేనేత పరిశ్రమశాఖ మంత్రి అవగాని భగవంతరావు నేడు విధానసభలో తెలియచేశారు

శ్రీ భగవంతరావు ఒక సావధాన తీర్మానంపై మాట్లాడుతూ సెకండరీ గ్రేడ్ శిక్షణపొంది నిరుద్యోగులుగా ఉన్నవారు చాలామంది ఉన్నారని వచ్చేరెండుమూడు సంవత్సరాలవరకు ఉద్యోగ అవకాశాలు తక్కువగా ఉన్నాయని అందువల్ల వచ్చే రెండు సంవత్సరాలవరకు సెకండరీ గ్రేడ్ శిక్షణను ఇవ్వవలసిన అవసరంలేదని ప్రభుత్వం భావించుతున్నదని స్పష్టం చేశారు.

ప్రభుత్వ శిక్షణ పాఠశాలల నిబ్బందిని అవసరమున్నచోట ప్రభుత్వ పాఠశాలలోను లేని మండలంలో జిల్లా పరిషత్తు పాఠశాలలలోను చేర్చుకొనవలసినదిగా జిల్లా విద్యాశాఖ అధికారులకు ఆదేశాలు ఇచ్చారని, ప్రయివేటు శిక్షణ పాఠశాలల నిబ్బందినికూడా వాని యాజమాన్యంతో కల ఇతర పాఠశాలలలో చేర్చుకొనమని కోరవలసినదిగా డి ఇ.ఓ లకు సూచించారని మంత్రి తెలిపారు.

ఈ సావధాన తీర్మానాన్ని కటారి మునస్వామి ప్రతిపాదించారు

ఎమ్. బాగారెడ్డి టి. పి. ఎస్. లో చేరిక

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 28

రాష్ట్రవిధాన పరిషత్ సభ్యుడు శ్రీ ఎమ్ బాగారెడ్డి తెలంగాణా ప్రజా సమితిలో చేరినట్టు నేడు విధానసభ స్పీకర్ శ్రీ బి పి సుబ్బారెడ్డి ప్రకటించారు.

ఇటీవల కొంతకాలంగా అధికార కాంగ్రెస్ సభ్యుడుగా ఉన్న శ్రీ బాగారెడ్డి ప్రజాసమితి సభ్యత్వాన్ని తిరిగి స్వీకరించారు.

అంగడి దుస్థితి

ఆర్యా,

మన రాష్ట్రంలో గురింపబడిన ముఖ్య పట్టణాలలో ఒకటైన కరీంనగర్‌లో మాంగాయల అమ్మ అంగడినకు కడుదైన్యముగా ఉంటున్నది పరిశుభ్రంగా అ అంగడికి కూరగాయలకని నంచి ఇష్టపడినవన్నీ భక్షమైన కూరగాయలకు ఉదులు అవరుధమ మరింధమతో కూడిన కూరగాయలను తీసుకుపోవలసి వస్తున్నది

పురపాలక సంఘంవారు నుంకిమీదను ఏ నూతన చేసుకొనేందుకే ప్రయత్నిస్తున్నారు కాని ప్రజల ఇక్కట్లను వ్యాపారస్థుల బాధలను అసలు ఆలోచించడంలేదు పిచ్చపట్టంగా రూపొందిన కరీంనగర్‌లో కూరగాయల అంగడికి అవసరమైన స్థలం లభించకపోవడం విచారకరం

ప్రస్తుతం ఉన్న అంగడిలో కూరగాయలు మాంసం అనే భేదములేకఅమ్మేవాళ్ళంతా కలిసి కూర్చుంటారు అదుర్వాసనలో ఇక కొనవాళ్ళ స్థితిని ఆలోచించరు అంతకూడా అచ్చట కొన్ని కిరాణా దుకాణాలు ఉన్నాయి మాంసము చేపల అమ్మకానికై వేరుగా కొంత స్థలమున్నప్పటికీ కూరగాయల అంగట్లోనే పెట్టుకుని అమ్ముతారు దీని మూలంగా కిరాణా దుకాణాలకు గిరాకీ తగ్గినదని వారు పురపాలక సంఘానికి ఎన్నో మార్లుదరఖాస్తులు కిరుతూవచ్చారు

మునిసిపల్ అధికారులు తగు శ్రద్ధ వహించి అసౌకర్యాలకు గురి అవుతున్న ప్రజల ఇబ్బందులను గురించి సరియైన కట్టుదిట్టాల చేసారని ఆశిస్తున్నాను

తిరుమల శ్రీనివాసాచార్యులు

కరీంనగర్

* * *

ఆర్.టి.సి. అధికారులకు విజ్ఞప్తి

ఆర్యా,

నగరంలో ఈమధ్య ఆర్ టి సి వారు బస్సుల సంబర్లు మార్చారు కొన్ని పాత నెంబర్లు మాత్రం మార్చి యలేదు. ఆర్ టి.సి.వారు వాయించిన నంబర్లు, అవి వేసే స్థలాలు ప్రజలకు చిన్న అక్షరాలలో ఉండడమువల్ల రాత్రి సమయాలలో కనబడడం లేదు కండక్టర్లను అడిగినా వారు నవ్యంగా సమాధానం చెప్పారు దీనివల్ల రాత్రి వేళ వయాణం చేసే బస్సు ప్రయాణికుల బాధలు వర్ణనాతీతమనవచ్చును దూరదూరాన వీధి దీపాలు ఉన్న చిన్న నంబరు రూటులో మరీ ఇబ్బంది కలుగుతున్నది కొన్ని చోట వీధి లైట్లు కూడా ఉండవు

ఆర్ టి సి వారు బస్సు నంబరు, అవి ఎక్కడినుండి ఎక్కడికి వెళుతాయో ఆ స్థలాల పేర్లు తెలుగులో పెద్ద అక్షరాలలో వ్రాయించి రాత్రి వేళలో బోర్డులకు లైట్ ఏర్పాటు కూడా చేయాలని ప్రతిపాదిస్తున్నాను తక్షణ ఆ ఏర్పాట్లు చేయాలనీ సంబంధిత అధికారులకు మనవి చేస్తున్నాము

ఎస్. రామాచారి

మలక్‌పేట.

* * *

ఆర్.టి.సి. అధికారులకు విజ్ఞప్తి

ఆర్యా,

బార్సినార్ చౌరస్తా, చిక్కడపల్లి నుండి బయలుదేరి వెళ్లే ప్రతి బస్సు ముషీరాబాద్ నుండి బయలుదేరినట్లయితే యాత్రికులు ముషీరాబాద్ ప్రజలకు పరిపూర్ణ సహకారము అందించగలరు ముషీరాబాద్ ప్రాంతములోని కార్మికులు వెనుకబడిన పర్తియులకు నాంపల్లి సచివాలయము మెహిదిపట్నం, విజయనగర్ కాలనీ మొదలగు ప్రాంతములకు పోవడానికై ఇబ్బంది పడుతున్నారు.

ఆర్ టి సి అధికారులు ముషీరాబాద్ ప్రాంతపు ప్రజల ప్రయాణ సమస్యను పరిశీలించగలరని కోరుత

రాజ్యాంగ సవరణవల్ల రాష్ట్రాలకు మైనారిటీలకూ నష్టం కలిగే ప్రమాదం

సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి కోకా సుబ్బారావు హెచ్చరిక

టివేండ్రం, జూలై 28 (పిటిఐ)

రాజ్యాంగచట్టంలోని ప్రాథమికహక్కులను పూర్తిగా తొలగించివేయటానికిగాని, తుడిచిపెట్టటానికిగాని అనుకూలంగా ఉండేట్లు పార్లమెంటుకు అధికారాన్ని దేశ రాజ్యాంగ చట్టంలోని 368 ఆర్టికల్‌ను సవరించే ఉద్దేశ్యంతో ప్రవేశపెట్టనున్న బిల్లు చట్టరూప దాల్చినట్లయితే మైనారిటీ వర్గాలకూ, రాష్ట్రాలకూ తీవ్రమైన నష్టం కలుగుతుందని సుప్రీంకోర్టు మాజీప్రధాన న్యాయమూర్తి శ్రీ కోకా సుబ్బారావు నిన్న ఇక్కడ అన్నారు.

మైనారిటీవర్గాలవారు, ఈ చట్టంవల్ల పార్లమెంటరీ మెజారిటీ దయాదాక్షిణ్యాలపై ఆధారపడవలసిన స్థితి ఏర్పడుతుందనీ కాల్పనికమైనా వారి హక్కులనే పూర్తిగా కోల్పోయే పరిస్థితులు ఏర్పడతాయనీ, అదేవిధంగా రాష్ట్రాలుకూడా కేంద్రం దయాదాక్షిణ్యాలపై ఆధారపడుతూ స్వతంత్రవ్యవహారాన్ని కోల్పోవలసివస్తుందనీ ఆయన శాసనసమావేశంలో మాట్లాడుతూ చెప్పారు తెలియజేశారు.

కేరళ విశ్వవిద్యాలయంలో లా కాన్వకేషన్‌లు వ్యయం చేస్తున్నట్టు ఆయన తన స్మారకఉపన్యాసాలలో భాగంగా భారతీయ సమాజాసామ్యం అనే విషయాలపై మూడురోజులపాటు చేయవలసిన ప్రసంగాలలో రెండవరోజున ఉపన్యసిస్తూ శ్రీ కోకా సుబ్బారావు పైవిషయాలు వెల్లడించారు

విదేశాలకు వెళ్లిన వైద్యులలో సగంమంది తిరిగిరాని స్థితి

మచిలీపట్నం జూలై 28 (పిటిఐ)

రాష్ట్రంనుండి ఉన్నత చదువులకై విదేశాలకు వెళ్లిన వైద్య పట్టభద్రులలో 45 శాతం మంది తిరిగి రాలేదని రాష్ట్ర వైద్యశాఖ డైరెక్టర్ డాక్టర్ కె రమేశ్ పాయ్ చెప్పారు

ఈ విషయాన్ని తీవ్రంగా పరిశీలిస్తున్నామని భారతీయ వైద్యసంఘం కృష్ణాజిల్లా శాఖ సమావేశంలో మాట్లాడుతూ చెప్పారు

ప్రతి వైద్య విద్యార్థిపై 80 వేల రూపాయలు తెలియజేశారు.

నిరుద్యోగ నిర్మూలనే ప్రణాళికా లక్ష్యమని సుబ్రహ్మణ్యం వివరణ

చండీగఢ్, జూలై 28 (యు.ఎన్.ఐ)

దారిద్ర్య నిర్మూలనకై అధికాంశం గ్రామీణ ప్రజల ఆదాయాన్ని పూర్తి చేయడానికి ఉద్యోగ అవకాశాలను పెంచే విధంగా ప్రణాళికా విధానాన్ని రూపొందించుకోవాలని కేంద్ర ప్లానింగ్ శాఖ మంత్రి సి. సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు

భారత యువకసమాజ్ పంజాబ్ శాఖ ఏర్పాటుచేసిన పాసింగ్ సమావేశంలో ఆదివారంనాడు ప్రసంగిస్తూ సమాజంలోని వివిధ వర్గాలమధ్యగల ఆర్థిక వ్యత్యాసాల నిర్మూలన నేడు మనదేశం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యఅని ఆయన అన్నారు

వెనుకబడినతనం, దారిద్ర్య, నిర్మూలనకు ఉద్దేశించిన కార్యక్రమాలలో యువకులు పాలొనవలసిన అవశ్యకతను వివరిస్తూ దేశాన్ని పెద్దపెట్టున పారిశ్రామికం చేయడపై వ్యవసాయం శీఘ్రగతిన అభివృద్ధి చెందగలదని అందువల్ల సైన్సు సాంకేతిక శాస్త్రాల బోధనకు ప్రాధాన్యం ఇవ్వవలసిన్నామని సుబ్రహ్మణ్యం వివరించారు.

బీదప్రజల కొనుగోలుశక్తిని అభివృద్ధి పరచడమే ప్రణాళికానమూనా లక్ష్యమని నిరుద్యోగులకు వ్యవసాయరంగంలో ఉద్యోగాలను ఇవ్వగల విధానాన్ని పూర్తిగా మార్చివేయవలసిన అవశ్యకత కలదని, గ్రామాల పాలనపదికపై భూములను అభివృద్ధి పరచాలని సుబ్రహ్మణ్యం కోరారు

పశ్చిమ బెంగాల్ బడ్జెటుకు పార్లమెంటు ఆమోదం

న్యూఢిల్లీ, జూలై 28 (పిటిఐ)

పశ్చిమబెంగాల్‌లో రాష్ట్రపతిపాలనను విధించడాన్ని 1971-72 సవత్సరపు బెంగాల్ బడ్జెట్‌ను క్రమబద్ధీకరణ బిల్లును పశ్చిమ బెంగాల్‌కై శాసనాలుచేసే అధికారాన్ని రాష్ట్రపతికి సంక్రమింపచేసే బిల్లును సోమవారంనాడు లోక్‌సభ ఆమోదించింది

ఈ అన్నిబిల్లులపై జరిగిన చర్చకు హోం వ్యవహారాల సహాయమంత్రి కె సి పంత్ సమాధానమిస్తూ బంగ్లా బంద్‌ను జరిపే ఉద్దేశాన్ని మానవలసినదిగా కమ్యూనిస్టు మార్క్సిస్టు పార్టీకి విజ్ఞప్తి చేశారు బంగాదేశ్ సమస్యవల్ల పూర్తిదేశం వత్యేకంగా పశ్చిమబెంగాల్ ఎదుర్కొంటున్న క్లిష్టతలదృష్ట్యా బంద్ జరుపడం భావ్యంకాదని ఆయన అన్నారు.

పశ్చిమ బెంగాల్ వర్తమాన సంవత్సరం బడ్జెటుకు నేడు రాజ్యసభ తనసాధారణ ఆమోదాన్ని తెలిపింది రాజ్యసభలో నాలుగు గంటలపాటు జరిగిన చర్చకు ఆర్థికశాఖ ఉపమంత్రి సుశీలా రోహాట్గి సమాధానం చెబుతూ బెంగాల్ వ్యవహారాలకై కేంద్రంలో ప్రత్యేకంగా మంత్రి సిద్ధార్థ శంకర్‌రేను నియమించడంవల్ల ఇందు అధికారం ఏమీ ఏర్పడలేదని అన్నారు

కుర్చపల్లి గ్రామంవద్ద గుర్తుతెలియని శవం

(ఆంధ్రభూమి విలేకరి)

రమణాదపల్లి జూలై 28

జనగామ తాలూకా కుర్చపల్లి గ్రామ శివారులోని ఇప్పగూడెం పోయేదారిలో ఇటివల గుర్తు తెలియని శవం అగపించింది.

మృతి చెందిన వ్యక్తికి దాదాపు 30 సంవత్సరాల వయస్సు ఉంటుంది జనగామ పోలీసువారు పంచనామాదేసి శవాన్ని తీసుకువెళ్లారు

సమ్మెకాలానికి సిబ్బంది జీతాల చెల్లింపు పై సానుభూతితో పరిశీలన

ప్రభుత్వ నిర్ణయంరేపు అసెంబ్లీలో ప్రకటన: ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి వెల్లడి

(ఆంధ్రభూమి పతినిధి)

హైదరాబాద్ జూలై 28

రాష్ట్రప్రభుత్వోద్యోగులకు సమ్మెకాలానికి జీతాలుచెల్లించే విషయాన్ని ప్రభుత్వం సానుభూతితో పరిశీలిస్తున్నది ఆర్థిక మంత్రి శ్రీ విజయ భాస్కరరెడ్డి యీ నెల 30వ తేదీన బడ్జెట్‌ను సమర్పిస్తూ దీనిపై ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రకటించగలరని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు రాష్ట్ర విధాన సభలో చెప్పడంజరిగింది

సమ్మెకాలానికి ఎస్.జి.వోలకు జీతాలు చెల్లించక పోవడ వల్లవారు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారనటూ వచ్చిన సావధాన తీర్మానాన్ని పురస్కరించుకొని ప్రభుత్వం యీ విధంగా హామీ ఇచ్చినది

ఆర్థిక మంత్రి శ్రీ విజయ భాస్కరరెడ్డి ఒక ప్రకటన చేస్తూ సమ్మెకాలానికి జీతాలు ఇవ్వాలనే విజ్ఞప్తి ప్రభుత్వం తరఫున, సానుభూతితో పరిశీలిస్తున్నదని చెప్పారు ఎస్.జి.వో నాయకులతో తాను జరిపిన చర్చలను గూర్చి శ్రీ విజయభాస్కరరెడ్డి వివరించారు

అంతకుముందు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య, శ్రీ ఆర్ మహానంద, తమ సావధాన తీర్మానంపై ప్రసంగిస్తూ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు తమ 63వ జన్మదినోత్సవం సందర్భంగా యీ అంశంపై సుముఖంగా ప్రకటనచేయాలని సూచించారు

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి సభలో లేకపోవటంతో శ్రీ గోపాలకృష్ణయ్య ఆయనకు శుభాకాంక్షలు తెలియచేస్తూ, ఈ శుభసమయాన్ని పురస్కరించుకొని ముఖ్యమంత్రి ప్రకటనచేయాలని కోరారు

పదవులకు, అధికారపక్షానికి చెందిన అనేకమంది శాసనసభ్యులు విజ్ఞప్తులను పురస్కరించుకొని ప్రభుత్వం యీ సమస్యను సానుభూతితో పరిశీలిస్తున్నదని శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు

గత 15 సంవత్సరాలలోను ప్రభుత్వం తమ సిబ్బంది కోర్కెలను సానుభూతితోనే పరిశీలిస్తున్నది సుహృద్భావ వాతావరణంలో పాలనాయంత్రాంగం పని చేస్తున్నదని ముఖ్యమంత్రి అన్నారు

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎంతో క్లిష్టంగా ఉన్నప్పుడు అదనుకాని సమయంలో ప్రభుత్వ సిబ్బంది సమ్మెకు తలపడ్డారు ప్రభుత్వం ఇచ్చిన సలహాలను వారు పెడచెవిని పెట్టారు అని ముఖ్యమంత్రి అన్నారు ఇతర పార్టీ సభ్యులు చేస్తున్న విజ్ఞప్తులే కాక తమ పార్టీ (అధికార కాంగ్రెస్) సభ్యులు కూడా ప్రభుత్వంపై ఎంతో ఒత్తిడి తీసుకు వస్తున్నారని అందువలనే జీతాలు చెల్లించే విషయాన్ని ప్రభుత్వం సానుభూతితో పరిశీలిస్తున్నదని ముఖ్యమంత్రి చెప్పారు.

శ్రీయుతులు వావిలాల గోపాలకృష్ణయ్య, కె. సత్యనారాయణరాజు ఎన్. రాఘవరెడ్డి, మహమ్మద్ రజబ్ అలీ సుల్తాన్ సలాహుద్దీన్ ఒవైసీ ఆర్. మహానంద, పూల సుబ్బయ్య, కె. గోవిందరావు కలసి యీ సావధాన తీర్మానం ప్రవేశపెట్టారు

రాష్ట్రంలో గిరిజన సంక్షేమానికై చర్యలు

సహకార సంఘాల రిజిస్ట్రార్ హుషింఆలీ వివరణ

(ఆంధ్రభూమి విలేకరి)

వరంగల్, జూలై 28

రాష్ట్రగిరిజన సహకార కార్పొరేషన్ సిబ్బంది వ్యవహారాల పరిశీలన, సహకార సంఘాల రిజిస్ట్రార్ శ్రీ హుషింఆలీ అధ్యక్షతనుగా, రాష్ట్రఆర్థికశాఖ డిప్యూటీ కార్యదర్శి, గిరిజన సహకార కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ విశాఖపట్నం జిల్లా కలెక్టరు గిరిజన సంక్షేమశాఖ డైరెక్టరు సభ్యులుగా ఒక కమిటి ఏర్పడింది

ఈ కమిటి విశాఖపట్నం శ్రీకాకుళం వరంగల్ సందర్శించారనీ, అదిలాబాద్ సందర్శించ వున్నారనీ శ్రీ హుషింఆలీ తెలియజేశారు

తెలంగాణాలో 8 గిరిజన సహకార సంఘాలూ, ఆంధ్రప్రాంతంలో 14 సంఘాలు పనిచేస్తున్నాయని ఆయన చెప్పారు తెలంగాణాలో కొత్త సంఘాలు ప్రారంభించనున్నామని ఆయన అన్నారు.

ఈ గిరిజన సంక్షేమ సంఘాలసిబ్బంది వ్యయం కింద 1970-71లో రూ. 5 లక్షల 75 వేలు ఖర్చు అయిందనీ, గోదాముల నిర్మాణానికై 5 లక్షల 75 వేలును ఖర్చు అయిందనీ శ్రీ హుషింఆలీ చెప్పారు

వరంగల్ జిల్లాలో డ్రైవర్లుగా శిక్షణ పొందిన గిరిజనులకు 10 ఆటోరిక్షాలు కేటాయించారు ఈ గిరిజన సహకార సంఘాలద్వారా ఇవ్వడలచామనీ ఇప్పటికే 60 మంది గిరిజనులు డ్రైవర్లు ట్రైనింగ్ పొందారనీ ఆయన చెప్పారు

పట్టణ ఆస్తులపై గరిష్ఠ పరిమితి విధించడానికి ఒరిస్సా నిర్ణయం

భువనేశ్వర్, జూలై 28 (యు ఎస్ ఐ)

ఒరిస్సా ప్రభుత్వం పట్టణ పాంతాలపై పరిమితిని విధించడానికి ఈ సందర్భంగా కొంత రాబడి పొందించే విధానాన్ని అనుసరించడానికి నిర్ణయించినది

భారత ప్రభుత్వం సూచించిన విధంగా పట్టణ ఆస్తుల విలువ గరిష్ఠ పరిమితి ఐదు లక్షల వరకు ఉంచవచ్చని ఒరిస్సామంత్రివరం అంగీకరించినది

హౌరాజిల్లాలో ప్రముఖ నక్సలైట్ అరెస్టు

కలకత్తా, జూలై 28 యు ఎన్ ఐ

హౌరాజిల్లాలో ప్రథమ శ్రేణి నక్సలైట్ శ్రీ నాగువా కూర్మిని, హౌరాలోని ఒక ఇంటిలో నిన్న అరెస్టుచేసారు

నక్సలైట్ పార్టీ కేంద్రకమిటీ సభ్యుడైన శ్రీ కూర్మి పశ్చిమబంగ్లాలో ఆ జిల్లాలో ప్రతిపక్షనాయకులు విజయానంద్ చటర్జీ, శారాదిందు సేట్ జర్నలిస్టులు శాలీ దాస్‌నాహాతో సహా పెక్కుమందిని హత్య చేసినట్టు పోలీసులు చెప్పారు

జపాన్ బ్యాంకు డిస్కౌంటు రేటు తగ్గింపు

టోక్యో, జూలై 28 (రాయిటర్)

జపాన్ బ్యాంకు అధికారంగా డిస్కౌంటును రోజుకు సుమారు ఖాతానికి తగ్గించినట్టు ప్రకటించింది. నేటి నుండి ఈ తగ్గింపు అమలులోకి వస్తుంది.

దేశం ఆర్థికవ్యవస్థను పటిష్టపరచడానికై ఉద్దేశించిన ఈ తగ్గింపు 1965 నుండి ఇంతవరకుఉన్న డిస్కౌంటు రేట్లలో అతితక్కువఅని బ్యాంక్ అధికార్లు ప్రకటించారు.

ఘనమైన వారసత్వం



మీ కుటుంబము పట్ల మీకు గల ప్రేమకు ఒక మహత్తరమైన నిదర్శనం, ఏసిసి సిమెంటుతో కట్టిన గృహం. అనుదినం భద్రత, ఆదరం, సౌఖ్యం అందిస్తూ తరతరాలుగా నిలిచి ఉంటుంది. ఇప్పుడే ఆలోచించండి. ఎప్పుడో ఒకప్పుడు వారు మీకు ధన్యవాదాలు చెప్పుకుంటారు.

మీ సిమెంటు అవసరాలకు దగ్గరలో ఉన్న ఏసిసి సిమెంటు డీలరుతో గాని లేక ది సిమెంట్ మార్కెటింగ్ కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్, రహమత్ బిల్డింగ్, 66ఏ, రాష్ట్రపతి రోడ్, బాదుతో గాని సంప్రదించండి.

కాంక్రీట్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా, రహమత్ బిల్డింగ్, 66ఏ, రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాదు నుండి సాంకేతిక సహాయం లభిస్తుంది.

ACC
రైతు మిత్రులు

ది అసోసియేటెడ్ సిమెంట్ కంపెనీస్ లిమిటెడ్
ది సిమెంట్ మార్కెటింగ్ కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్

ఢిల్లీలాటరీస్ 17-7-71 తేదీన జరిగిన 26 వ డ్రాలో రు. 2,50 000 మొదటిబహుమతి పొందిన టికెట్ నెం. డి.ఎఫ్. 221138 ఈ లక్కీ టికెట్ కమల్ ట్రేడర్స్ వారు అమ్మినందులకు సగర్వంగా ప్రకటిస్తున్నారు.

ఢిల్లీ లాటరీస్

బీదవర్గం వారి సహాయార్థం 27 వ డ్రాను 27-8-1971 తేదీన జరుపబడును.

మొదటి బహుమతి రు. 2,50,000

లేదా రు. 1,50,000 రొక్కం మరియు మాలవ్యానగర్‌లో 417.5 చ మీటర్లప్లాటు మరియు ఎంబాసిడర్‌కారు (అన్ని సీరీస్‌కు మామూలే)

2వ బహుమతి రు. 50,000

లేదా రు. 20,000 రొక్కం మరియు డి. డి. ఎ నారాయణ రెసిడెన్షియల్ పథకంలోమూడు గదుల గృహం (అన్ని సీరీస్‌కు మామూలే)

3వ బహుమతి రు. 10,000

ప్రతిరోజు డ్రాలు
ఆగస్టు 10 నుండి 28 వరకు (ఆదివారాలు మినహా)
మొదటి బహుమతి రు. 4,000
రెండవ బహుమతి రు 1000/-

ప్రతి సీరీస్‌లో 60 ఒక్కొక్కటి రు. 100/- చొప్పున 240 బహుమతులు

ప్రతి సీరీస్‌లో 180 ఒక్కొక్కటి రు 50/- చొప్పున 720 బహుమతులు

సోమవారాలు అదనపు బహుమతులు

ఆగస్టు 16
మొదటి బహుమతి రు. 2,500/- లేదా దానికి బదులు టెలివిజన్
రెండవ బహుమతి రు. 500/- లేదా దానికి బదులు సీలింగ్ ఫంకా

ఆగస్టు 23
మొదటి బహుమతి రు 2,500/- లు లేదా దానికి బదులు రెఫ్రిజిరేటర్
రెండవ బహుమతి రు 500/- లేదా దానికి బదులు రేడియో సెట్టు

టికెట్లు లభించు ప్రదేశం

కమల్ ట్రేడర్స్

చీఫ్ డిస్ట్రిబ్యూటర్స్: అన్నిరాష్ట్రాల ప్రభుత్వ లాటరీలు 3-3-43/1 కాచిగూడ స్టేషన్‌రోడ్ ప్రభాత్ టాకీసువద్ద హైదరాబాద్; ఫోన్: 56006

బ్యాక్‌వర్డ్ క్లాసెస్ మహాసభ, బాలరాజుపల్లి శాఖ

(ఆంధ్రభూమి విలేకరి)

వేములవాడ జూలై 28

